# ఘనంగా బాబు క్యాంపు పాఠశాల వార్షికోత్సవం

## ఆనందోత్సవాల మధ్య విద్యార్థుల సందడి

## విద్యార్థులు బాగా చదవాలి

## ఎమ్మెల్యే కూనంనేని







చుంచుపల్లి , ఎన్ 45 న్యూస్ ,మండల పరిధిలోని బాబు క్యాంపు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం హెచ్ఎం నీరజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడుతూ విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆయన ఆకాంక్షిస్తూ , ప్రభుత్వ పాఠశాలలో చదివినవారు నేడు ఉన్నత స్థానాలలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా చదవాలని ఆయన విద్యార్థులు ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా , జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న , మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి , చంద్రగిరి శ్రీనివాస్ , కంచర్ల జమలయ్య , పోలుమూరి శ్రీనివాస్ , యూసఫ్ , ఎండి బాబ్జి , ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ––నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే





కారేపల్లి ఎన్ 45 న్యూస్ : గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఈ మేరకు కారేపల్లి మండలంలోని  ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ దేవాలయం వద్ద శనివారం ఇల్లందు వయా కారేపల్లి కమలాపురం ద్వారా ఖమ్మం వెళ్లేందుకు ఇల్లందు బస్సు డిపో ఏర్పాటుచేసిన నూతన బస్ సర్వీసును వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు స్థానికులు తమకు బసౌకర్యం కావాలని విన్నవించిన క్రమంలో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన బస్ సర్వీస్ ఏర్పాటుతో దాదాపు 50 గ్రామాల ప్రయాణించటానికి అందుబాటులో ఉంటుందన్నారు. పలు గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కల్పించాలని వచ్చిన విజ్ఞప్తులను సంబంధిత ఆర్టీసీ డిపో మేనేజర్ కు తెలియజేయడం జరిగిందని త్వరలోనే ఆ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.దేవేంద్ర గౌడ్ ఎస్ టి ఏ సంజీవ రాణి  పర్సా ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమాశంకర్, బానోత్ రామ్మూర్తి నాయక్, ఇమ్మడి తిరుపతిరావు,దారావత్ హేమలత బాలాజీ నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు హీరా లాల్,ఎండి యాకూబ్ పాషా,ధారావత్ వినోద్ నాయక్ మేదరి వీర ప్రతాప్ టోనీ బద్రు నాయక్, గుగులోత్ నవీన్, లకావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు

# ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ చెయ్యాలని మంత్రి కి వినతి

# –మూల మధుకర్ రెడ్డి.



బయ్యారం,ఎన్ 45 న్యూస్,బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామల మధ్యలో ఉన్న ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇచ్చిన సిఫారస్ లేఖను రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి శనివారం బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ కలిసి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 62 లో సుమారు 4.33 గుంటల విస్తీర్ణం గల ఊరకుంట చెరువును పూడిక తీయడం వల్ల గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి మంచి నీటి కొరతా తిరుతుందని,మృత్యుకారులకు చాపల పెంపకానికి అనువుగా ఉంటుందని, సుందరీకరణ పనులు చేయటం వల్ల గ్రామాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.అలాగే ఊరకుంట చెరువు చుట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వలన వృద్ధులకు,అనారోగ్య సమస్యలు ఉన్నవారికి, గ్రామస్తులకు వాకింగ్ చేయుటకు అందుబాటులో ఉంటుందని,త్వరలో నేషనల్ హైవే నిర్మాణ పనులు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఆదివారం నిర్వహించుకునే సంతను కూడా వాకింగ్ ట్రాక్ పై నిర్వహించుకోవచ్చుని, ఊరకుంట చెరువు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవచ్చని మంత్రి కి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కూడా సానుకూలంగా స్పందించారనీ వారు తెలిపారు.

# వెంగళరావు కాలనీ అంగన్వాడి లో పోషణ్ పఖ్వాడా






ఇల్లందు ఎన్ 45 న్యూస్:పోషణ్ పఖ్వాడా అనేది పోషకాహార లోపాన్ని అరికట్టడానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి నిర్వహించే ఒక కార్యక్రమం. . ఈ కార్యక్రమం ముఖ్యంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుంది. ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం ఇల్లందు పట్టణంలోని 15వ వార్డు వెంగళరావు కాలనీ అంగన్వాడి సెంటర్ నందు పూలమాలి కుసుమ గర్భిణీ కి సెంటర్ నందు పెద్ద ఎత్తున మహిళల ఆధ్వర్యంలో శ్రీమంతం ఘనంగా నిర్వహించినారు అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ,సూపర్వైజర్ రోహిణి ,అంగన్వాడి టీచర్ శారద ,ఏఎన్ఎం మీనా శ్రీదేవి, ఆశా వర్కర్ విమల ,అంగన్వాడి ఆయా రజిత తో పాటు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల తల్లులు వార్డు మహిళలు పాల్గొన్నారు.

# జెకే ఓసి నిర్వాసితులు జి.యం ఆఫీస్ ఎదుట ధర్నా






ఇల్లందు ఎన్ 45 న్యూస్ : పట్టణంలో జేకే ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఆనాడు ప్యాకేజీ అందక నష్టపోయిన నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం నిర్వాసితులలో కొంత మందికి జేకే క్వార్టర్స్ లో నివాసం కొరకు ఇచ్చిన క్వార్టర్స్ ను ఖాళీ చేయించి కూల్చుడానికి చేస్తున్న ప్రయత్నలను విరమిం చుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి జియం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జి.యం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ జెకే ఓసి విస్తరణలో నష్టపోయిన వారికీ ఎటువంటి ఆధారం చూపించకుండా ఇచ్చిన క్వార్టర్స్ నుండి బలవంతంగా పంపించి వేయాలని సింగరేణి అధికారులు చూస్తున్నారని అన్నారు.ఆనాటి ఆర్డీఓనే స్వయంగా ఇచ్చిన స్థలలు కేటాయించిన పట్టాలను చెల్లవని, ఇవి తాము ఇచ్చిన పట్టాలు కావని, నకిలీ పట్టాలు అని అధికారులు అనడం హాస్యాస్పదం ఉందని అన్నారు.పట్టాలు ఇచ్చిన అధికారులే నకిలీ పట్టాలు అనడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు. నిర్వసితులు కొద్దీ మంది మాత్రమే ఉన్నారనే ఆలోచనతో అధికారులు పట్టించుకోకుండా భయపెట్టి, బెదిరించి బయటకు పంపాలని చూస్తున్నారని నిర్వసితులందరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ప్రత్యన్మయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని లేని పక్షం లో ఉద్యమలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఆనాడు ప్యాకేజీ విషయం లో అనేక అవకతవకలు జరిగాయని ఈ విషయం ను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.నిర్వసితులందరికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎ నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్ మరియు జేకే ఓసి నిర్వసితులు అశోక్ పాసి, సరస్వతి పాసి, లలిత, చంద్రకళ,సుభద్ర, పార్వతి పాసి, కిషోర్, బాబూలాల్ పాసి, అనిల్, కుమారస్వామి, ఎల్లమ్మ, నర్సయ్య, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.